మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

బుధవారం WEDNESDAY 30.10.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 14+ 8 Pages NIPUNA supplement | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 125 ‖ వెల (Price) రూ.6.50

ధన త్రయోదశి

బుధవారం, సూర్యోదయం: 6-14, సూర్యాస్తమయం: 5-45. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం శరత్ రుతువు ఆశ్వయుజ మాసం కృష్ణ పక్షం తిథి: త్రయోదశి పగలు 1-16 వరకు, తదుపరి చతుర్దశి. నక్షత్రం: హస్త రాత్రి 9-42 వరకు. వర్జ్యం: లేదు. రాహుకాలం: పగలు 11-59 నుంచి పగలు 1-25 వరకు. దుర్ముహూర్తం: పగలు 11-59 నుంచి పగలు 1-25 వరకు. అమృతకాలం: పగలు 2-55 నుంచి సాయంత్రం 4-44 వరకు. ధన్వంతరి జయంతి.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline





## అప్పుల్లో రేవంత్ కొత్త రికార్డ్

**60 ఏండ్ల సమైక్య పాలనను దాటేసిన పదినెలల రుణం**

**328 రోజుల్లో చేసిన అప్పు రూ.75,118 కోట్లు** › 2



## 70 ఏండ్లు పైబడిన అందరికీ ఆయుష్మాన్ భారత్

ప్రారంభించిన ప్రధాని

ఎయిమ్స్ దవాఖానల్లో ఇక డ్రోన్ సేవలు › 7



మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ నేత, మాజీమంత్రి నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు నిరసన సభలో.. తమకు రుణమాఫీ కాలేదంటూ చేతులెత్తిన రైతులు

# పోరాడుదాం.. పొగబెడుదాం



వనపర్తిలో మంగళవారం జరిగిన రైతు నిరసన సదస్సులో మాజీమంత్రులు హరీశ్‌రావు, వీ శ్రీనివాస్‌గౌడ్, సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

- ఏ ఎన్నిక వచ్చినా కాంగ్రెస్‌ను పాతరేద్దాం
- కాంగ్రెస్ పాలనలో రైతులకు సంతోషమేది?
- దేవుళ్లపై ఒట్టుపెట్టి రేవంత్ మాటతప్పిండు
- రుణమాఫీ, రైతుభరోసా అంటూ పచ్చిమోసం
- అతి చేస్తున్న పోలీసులనూ గుర్తుపెట్టుకుంటం
- వనపర్తి రైతు నిరసన సదస్సులో హరీశ్‌రావు
- కాంగ్రెస్‌ను బొందపెట్టాలి: నిరంజన్‌రెడ్డి
- కేసులకు భయపడేది లేదు: శ్రీనివాస్‌గౌడ్
- రాష్ట్రంలో గూండాగిరీ : ఆర్ఎస్ ప్రవీణ్

**బిడ్డా రేవంత్‌రెడ్డీ!.. నా మీద ఎన్ని కేసులు పెట్టినా హామీలు అమలు చేసే దాకా నిన్ను ఎగవేతల రేవంత్‌రెడ్డి అని బరాబర్ పిలుస్త. బేగంబజారే కాదు ఏ బజార్‌లో ఎన్ని కేసులు పెట్టుకుంటవో పెట్టుకో! ఇడిసిపెట్టం. - హరీశ్‌రావు**

వనపర్తి, అక్టోబర్ 29 (నమస్తే తెలంగాణ) : 'పది వేలు ఉన్న రైతుబంధును 15 వేలు చేసి ఇస్తానని చెప్పి మాట తప్పిన కాంగ్రెసోళ్లను ఏం చేద్దాం..? రైతు బంధు ఇవ్వకున్నా ఊకుందామా?.. ఉరికిద్దామా?' అని రైతులను మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రశ్నించారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో అనేక హామీలిచ్చి గద్దెనెక్కిన తర్వాత ఏ ఒక్కటీ అమలు చేయని రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి పోరాటాలతోనే పొగబెట్టాలని పిలుపునిచ్చారు. గతంలో ఉన్న పథకాలను నిలిపేస్తూ.. కొత్త వాటిని కూడా అందించని కాంగ్రెస్‌ను వచ్చే ఎన్నికల్లో బొందబెట్టాలని › 2వ పేజీలో

## 36 గంటల్లో మరో బాంబు!

కాంగ్రెస్ సోషల్ మీడియా ప్రచారం › 2

# కుట్రలింకా ఆగిపోలేదు



- **ఇటీవలి పరిణామాలు ప్రారంభమే**
- **మున్ముందు తీవ్రత పెరిగే అవకాశం**
- **అయోమయానికి గురికావొద్దు**
- **సమరశీలంగా ఎదుర్కొందాం**
- **బీఆర్ఎస్ శ్రేణులు, సోషల్ మీడియా వారియర్లకు కేటీఆర్ దిశానిర్దేశం**

హైదరాబాద్, అక్టోబర్ 29 (నమస్తే తెలంగాణ): అన్నిరంగాల్లో వైఫల్యాలను ఎత్తిచూపుతున్నందుకు బీఆర్ఎస్‌పై రేవంత్‌రెడ్డి సర్కారు భారీ కుట్రలకు తెరలేపిందని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ సర్కారు ఎన్ని కుట్రలు చేసినా తెలంగాణ ప్రజాక్షేమమే బీఆర్ఎస్ శ్రేణుల లక్ష్యమని స్పష్టం చేశారు. అడుగడుగునా సర్కారు తప్పిదాలను, సీఎం రేవంత్‌రెడ్డి అవినీతిని ఎత్తిచూపుతున్నందుకు గులాబీ శ్రేణులపై ప్రభుత్వం తీవ్ర ఫ్రస్ట్రేషన్‌లో ఉన్నదని, ఆ నైరాశ్యంతోనే రాజకీయ వేధింపులకు దిగుతున్నదని చెప్పారు. సర్కారు వేధింపులు, బెదిరింపులను లెక్కచేయకుండా మద్దతుగా నిలిచిన పార్టీ శ్రేణులు, సోషల్ మీడియా వారియర్లకు కేటీఆర్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రెండు రోజులుగా బీఆర్ఎస్‌పై జరిగిన పరిణామాలు ప్రారంభమేనని, రానున్న రోజుల్లో వాటి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. కాంగ్రెస్ చేసే వ్యక్తిగత దాడులు, కుట్రలు, విష ప్రచారాలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ కుట్రపూరితంగా డీప్ ఫేక్ టెక్నాలజీ సహా ఇతరాల సహకారంతో ఆ పార్టీ పెయిడ్ ఆర్టిస్టులతో చేసే దుర్మార్గాలు ఇంకా పెరిగే అవకాశం ఉన్నదని కేటీఆర్ అనుమానం వ్యక్తంచేశారు. బీజేపీ, కాంగ్రెస్, టీడీపీ, వారి పెయిడ్ సోషల్ మీడియా అంతా కలిసి మూకుమ్మడిగా బీఆర్ఎస్‌ను టార్గెట్ చేయబోతున్నాయని చెప్పారు. అలాంటి కుటిల ప్రయత్నాలతో అయోమయానికి › 3వ పేజీలో

# మూసీపై తగ్గేదేలే!

- పునరుజ్జీవంపై వెనకడుగు వేయబోం
- నవంబర్ 1న పనులకు శంకుస్థాపన చేస్తా
- ప్రాజెక్టు కోసం పైసా కూడా ఖర్చు పెట్టం
- నిధులన్నీ ప్రైవేటు సంస్థల నుంచే సేకరణ
- బాపూఘాట్‌లో ఎత్తయిన గాంధీ విగ్రహం
- అవసరమైతే మూసీ వెంట పాదయాత్ర
- హైడ్రాతో రియల్ ఎస్టేట్ పడిపోలేదు
- దక్షిణ కొరియా పర్యటనకు వెళ్లి వచ్చిన జర్నలిస్టులతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్



హైదరాబాద్, అక్టోబర్ 29 (నమస్తే తెలంగాణ): మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుపై వెనకడుగు వేసే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. నవంబర్ 1న మూసీ పనులకు శంకుస్థాపన చేస్తామని వెల్లడించారు. రైతులకు ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ పూర్తిచేశామని రుణమాఫీ కింద దాదాపు రూ.18 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసినట్టు తెలిపారు. సాంకేతిక కారణాలతో కొన్ని ఆగిపోయి ఉండొచ్చని, వాటిని కూడా త్వరలోనే పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ కూడా పూర్తయినట్టు తెలిపారు. కొరియా పర్యటనకు వెళ్లి వచ్చిన జర్నలిస్టులతో మంగళవారం సచివాలయంలో రేవంత్‌రెడ్డి చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ › 10వ పేజీలో

# చెరబట్టింది వీళ్లే.. చర్యలేవి?

## హిమాయత్‌సాగర్ ఎఫ్‌టీఎల్ - బఫర్ అక్రమ నిర్మాణాల గుట్టు రట్టు



- కేవీపీ, వివేక్‌తోపాటు భారీఎత్తున నిర్మాణాలు చేపట్టిన శ్రీనిధి విద్యాసంస్థ
- ప్రముఖులకు చెందిన 83 అక్రమ నిర్మాణాలను గుర్తించిన జలమండలి
- ప్రభుత్వంలోని పలువురు పెద్దల నిర్మాణాలను విస్మరించిన అధికారులు
- మరి... వీళ్ల మురుగునీరు వదిలితే నగరవాసులు ఆ నీళ్లను తాగాల్నా?
- గండిపేట ఎఫ్‌టీఎల్‌లో కొరడా ఝుళిపించిన హైడ్రా.. వీటిపై గప్‌చుప్!

అది నేను కొన్నది. ఆ కాంపౌండ్ వాల్ నేను కట్టుకున్నది కాదు. వివేక్ వెంకటస్వామి ఫాంహౌస్ చట్ట ప్రకారంలేదని అంటున్నారు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నా. పరువు నష్టం దావా వేస్తా. ఎఫ్‌టీఎల్ నుంచి 30 మీటర్ల తర్వాత కట్టుకోవచ్చని చట్టం చెప్తున్నది. దాని ప్రకారమే నేను నిర్మాణం చేపట్టాను. ఏ విషయంలోనైనా నేను చట్టం ప్రకారమే చేస్తాను.

**- హిమాయత్‌సాగర్ చెంతన తన ఫాంహౌస్‌పై మాజీ ఎంపీ, తాజా కాంగ్రెస్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఇచ్చిన వివరణ ఇది.**

*నాగిరెడ్డిగూడ పరిధిలోని హిమాయత్‌సాగర్ జలాశయం ఎఫ్‌టీఎల్‌లో శాశ్వత నిర్మాణాలు.. అంటే జీ-1 వంటి భవనాలు ఉన్నాయనేది జలమండలి అధికారుల సర్వే నివేదికలో పొందుపరిచిన వాస్తవం.* › 10

నా ఫాంహౌస్ ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లో ఒక్క అంగుళం ఉన్నట్టు అధికారుల సర్వేలో తేలినా, నా సొంత ఖర్చులతో 48 గంటల్లో కూల్చివేయిస్తా. కాంగ్రెస్ నేతగా నాకు మినహాయింపులు వద్దు. సాధారణ పౌరుడి విషయంలో చట్టం ఎలా వ్యవహరిస్తుందో అదే చాలు!

**-సీఎం రేవంత్‌రెడ్డికి ఇటీవల రాసిన లేఖలో కాంగ్రెస్ సీనియర్ నేత కేవీపీ స్పష్టీకరణ**

*హిమాయత్‌సాగర్ పరిధిలోని కేవీపీ (కే ఉజ్వల్) ఫాంహౌస్ ప్రహరీ బఫర్‌జోన్ పరిధిలోకి వస్తుందనేది జలమండలి అధికారుల సర్వే తేల్చిన నిజం.*

అజీజ్‌నగర్‌లో శ్రీనిధి స్కూల్ యజమాని కేటీ మహికి (మంత్రి వియ్యంకుడు అయిన ప్రస్తుత కాంగ్రెస్ ఎంపీ భాగస్వామ్యం ఇందులో ఉంది) చెందిన ఒక చిన్న భవనం, కార్మికుల గుడిసెలు, ఆయన నివాస ప్రాంగణంలోని గోల్ఫ్ కోర్ట్, బంకర్, ప్రహరీ, మరి కొన్ని చిన్న నిర్మాణాలు, క్రికెట్ గ్రౌండ్ ప్రహరీ ఇవన్నీ ఎఫ్‌టీఎల్ పరిధిలోకి వస్తాయని సర్వేలో తేల్చారు.

*పేదలపై గర్జిస్తున్న హైడ్రా బుల్డోజర్లు ఇప్పుడు ఏం చేస్తాయి? భారీ యంత్రాలతో గండిపేట పరిధిలో వ్యాపారవేత్తల భవనాలను ఫర్నిచర్‌తో సహా ధ్వంసం చేసిన హైడ్రా తక్షణ కర్తవ్యం ఏమిటి? గీతా ప్రబోధానుసారం కూల్చివేతలు చేపడుతున్నామన్న ప్రభుత్వానికి పెద్దల అక్రమ నిర్మాణాలు కనిపిస్తున్నాయా? సామాన్యుడి ప్రశ్నలివి!*

**కీమోథెరపీ, ఫొటోథెరపీ**

## ఏకకాలంలో

**క్యాన్సర్‌కు సరికొత్త చికిత్స**

**అభివృద్ధి చేసిన శాస్త్రవేత్తలు** › 7

# కుల సర్వేనా? కోతల సర్వేనా?

- సర్కారు కులగణన సర్వేపై అనుమానాలు
- సర్వే ఫారం ప్రశ్నలపై ప్రజల్లో తీవ్ర చర్చ
- స్థిర, చరాస్తులు, ఆదాయ వివరాల సేకరణ
- ఉన్న పొలం, పొందిన స్కీములపైనా ఆరా
- అప్పులు ఎందుకు తీసుకున్నారనే ప్రశ్నలు
- ఇంటి గదులనూ లెక్కించనున్న సర్కార్
- కోళ్లు, బాతులు, పందులు, గొర్రెలూ గణన
- 'సంక్షేమం'లో కోతలకోసమేనని ప్రచారం



హైదరాబాద్, అక్టోబర్ 29 (నమస్తే తెలంగాణ) : కుల గణన పేరుతో ప్రభుత్వం చేపట్టబోయే సర్వేపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కుల సర్వే మాటున సంక్షేమ పథకాల్లో కోతలు పెట్టే కుట్ర దాగి ఉన్నదనే అభిప్రాయాలు సర్వత్రా వినిపిస్తున్నాయి. వచ్చే నెల 6 నుంచి చేపట్టే 'సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే'కు సంబంధించి ప్రభుత్వం మంగళవారం 'ప్రశ్నావళి'ని విడుదల చేసింది. 'సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులసర్వే' పేరిట దీనిని చేపడుతున్నది. ఇందులో అడుగుతున్న ప్రశ్నలు చూస్తే మేధావులు, విశ్లేషకుల్లో అనేక సందేహాలు తలెత్తుతున్నాయి. కులాల వారీగా జనాభాను గుర్తించే సాకుతో ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో లబ్ధిదారులను తగ్గించుకునేందుకే ప్రభుత్వం ఈ సర్వే › 2వ పేజీలో

## బ్యాంక్ గ్యారెంటీ ఇస్తేనే సీఎంఆర్

**మిల్లు కెపాసిటీలో 25% వరకు గ్యారెంటీ తప్పనిసరి.. సివిల్ సప్లయ్ నిర్ణయం** › 10

## గ్యారెంటీ ఇవ్వలేం.. ధాన్యం దించుకోం

**సివిల్ సప్లయ్ నిబంధనలపై మిల్లర్ల ఆగ్రహం**

**ధాన్యం కొనుగోలు పాలసీలో ఉండలేమని స్పష్టీకరణ.. ప్రభుత్వానికి ఘాటుగా లేఖ** › 10

**'డీఎంహెచ్‌వో'ల నియామకంలో**

# అవినీతి

**మహబూబ్‌నగర్‌లో ఇప్పటికే రెగ్యులర్ డీఎంహెచ్‌వో** › 8

**బదిలీ చేయకుండానే ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో నియామకం**


**భారీ మొత్తంలో నగదు చేతులు మారిందని ఆరోపణలు**


## సబ్‌రిజిస్ట్రార్ అరెస్ట్

**నకిలీ పత్రాలతో రిజిస్ట్రేషన్‌కు సహకరించిన జ్యోతి**

**కుత్బుల్లాపూర్‌లో పనిచేసినప్పుడు అక్రమాలు** › 8

**అధికారికి 14 రోజుల రిమాండ్ విధించిన కోర్టు**



# పెట్టుబడుల కటకట!



**అప్పుడు స్వర్గధామం... ఇప్పుడు అయోమయం**


- కాంగ్రెస్ పాలనలో మసకబారుతున్న తెలంగాణ ఖ్యాతి
- పెట్టుబడుల్లో టాప్-8 లిస్టులో అట్టడుగున తెలంగాణ
- రాష్ట్రానికి రావాల్సిన భారీ ప్రాజెక్టుల్లోనూ తగ్గుదల › 3
- మనకంటే చాలా మెరుగ్గా ఒడిశా, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్
- రేవంత్ ప్రభుత్వ ప్రతికూల నిర్ణయాలే కారణం: నిపుణులు

# పారిశ్రామికం వెలవెల!



తెలంగాణలో కంపెనీలు పెట్టాలంటేనే హడల్

- ఐదేండ్ల కనిష్ఠ స్థాయికి పడిపోయిన కంపెనీల నమోదు
- బీఆర్ఎస్ హయాంతో పోల్చితే 12 శాతానికిపైగా తగ్గుదల
- కేంద్ర కంపెనీ వ్యవహారాల శాఖ త్రైమాసిక నివేదికలో వెల్లడి
- రేవంత్ సర్కార్‌పై పెట్టుబడిదారుల్లో సడలుతున్న నమ్మకం
- కాంగ్రెస్ ప్రభుత్వ అసంబద్ధ నిర్ణయాలతో తీవ్ర ప్రభావం › 3



## గిరిజన బాలికపై గ్యాంగ్ రేప్

ముగ్గురిపై పోక్సో కేసు నమోదు

నిందితులపై చర్యలు తీసుకోవాలి

గిరిజన సంఘాల డిమాండ్ › 8